- రాజకీయాలకు ఒడిశా నేత పాండియన్ గుడ్‌బై
- ముంబైలో ఒకేసారి రన్‌వేపై రెండు విమానాలు
- కంగనను కొట్టిన కానిస్టేబుల్‌కు రైతుల మద్దతు
- ఎన్సీపీ అజిత్ వర్గానికి దక్కని క్యాబినెట్ బెర్త్!
- ప్యాకేజ్డ్ ఫుడ్‌లో చక్కెర 10శాతమే ఉండాలి

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



సోమవారం MONDAY 10.6.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 8+12 Pages: 8+12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 347 ‖ వెల (Price) రూ.6.50 | చవితి

సోమవారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-50. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: చవితి సాయంత్రం 4-15 వరకు. నక్షత్రం: పుష్యమి రాత్రి 9-40 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 7-20 నుంచి ఉదయం 8-58 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-41 నుంచి పగలు 1-34 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-19 నుంచి సాయంత్రం 4-11 వరకు. అమృతకాలం: పగలు 2-54 నుంచి సాయంత్రం 4-35 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




ఆదివారం రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో మోదీతో ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేయిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# 72 మందితో క్యాబినెట్

## 30 మంది క్యాబినెట్ మంత్రులు.. 41 మందికి సహాయ హోదా.. కొలువుదీరిన మోదీ సర్కార్

- మూడోసారి ప్రధానమంత్రిగా మోదీ ప్రమాణం
- ప్రతి నలుగురు ఎంపీల్లో ఒకరికి మంత్రి పదవి
- తెలంగాణ నుంచి కిషన్‌రెడ్డి, బండి సంజయ్
- మంత్రివర్గంలోకి ఆంధ్రప్రదేశ్ నుంచి ముగ్గురు
- స్మృతి ఇరానీ, అనురాగ్ సహా గత ప్రభుత్వంలోని 37 మంది మంత్రులకు ఈసారి దక్కని అవకాశం
- క్యాబినెట్ బెర్తుల్లో కూటమి పార్టీలకు ప్రాధాన్యం
- గతంలో ఒక్కరూ లేరు.. ఈసారి ఐదుగురికి చాన్స్
- మోదీకి శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, హరీశ్‌రావు

న్యూఢిల్లీ, జూన్ 9: కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కార్ కొలువుదీరింది. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం రాత్రి న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రమాణస్వీకారం చేశారు. మోదీ సహా 72 మందితో కేంద్ర క్యాబినెట్ కూడా ఏర్పాటైంది. ప్రధాని, మంత్రులతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణస్వీకారం చేయించారు. 30 మందికి క్యాబినెట్ మంత్రులుగా అవకాశం లభించింది. మరో ఐదుగురిని స్వతంత్ర హోదాతో సహాయ మంత్రులుగా, 36 మందిని సహాయ మంత్రులుగా మంత్రివర్గంలోకి తీసుకున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను ఐదేండ్ల తర్వాత మరోసారి 3వ పేజీలో


**క్యాబినెట్‌లోకి ఏడుగురు మాజీ ముఖ్యమంత్రులు**

**ఒక్క ముస్లిం కూడా లేని కేంద్ర మంత్రి వర్గం**

**పదేండ్ల తర్వాత లోక్‌సభలో ప్రతిపక్ష నేత**

**క్యాబినెట్‌లో తగ్గిన మహిళల ప్రాతినిధ్యం**

-లోపలి పేజీల్లో...


# ఉద్యమ ప్రశ్నలు లేకుండానే గ్రూప్-1 పేపర్

- తెలంగాణ అస్తిత్వాన్ని విస్మరించి ప్రశ్నలిచ్చిన వైనం
- కాంగ్రెస్ ప్రభుత్వ కొత్త పథకాలపై రెండు ప్రశ్నలు
- రాష్ట్రవ్యాప్తంగా సజావుగా గ్రూప్-1 ప్రిలిమ్స్
- నిమిషం నిబంధనతో పరీక్షకు పలువురు దూరం



గ్రూప్-1 పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులను చెక్ చేస్తున్న సిబ్బంది

హైదరాబాద్, జూన్ 9 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ఆనవాళ్లు.. తెలంగాణ ఉద్యమం గురించి ప్రస్తావన లేకుండా గ్రూప్ -1 ప్రిలిమ్స్ ప్రశ్నలిచ్చారు. తెలంగాణ మలి, తొలిదశ ఉద్యమం, భాష, సినిమాలు, మాండలికాలను పూర్తిగా విస్మరించారు. తెలంగాణ అస్తిత్వం లేకుండానే ప్రశ్నపత్రాన్ని రూపొందించడం గమనార్హం. గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షను ఆదివారం టీజీపీఎస్సీ నిర్వహించింది. గతంలో రెండు సార్లు గ్రూప్ -1 ప్రిలిమ్స్‌ను నిర్వహించగా, తెలంగాణతో మిళితమైన ప్రశ్నలు అనేకం ఇచ్చారు. రాష్ట్రంలోని ఉద్యోగాలను స్థానికులైన తెలంగాణ బిడ్డలే దక్కించుకోవాలన్న ఆలోచనతో తెలంగాణతో ముడిపడి ఉన్న అనేక అంశాలపై ప్రశ్నలిచ్చారు. కానీ ఆదివారం నిర్వహించిన గ్రూప్ -1లో ఒక్క ప్రశ్న కూడా కానరాకపోవడం గమనార్హం. దీంతో తెలంగాణ బిడ్డలకు అన్యాయం జరుగుతుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. కాగా రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన మహాలక్ష్మి, గృహజ్యోతిపై రెండు ప్రశ్నలిచ్చారు. మహాలక్ష్మిలో భాగమైన ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను సబ్సిడీ ధరకు సరఫరా చేయడంపై ఒక ప్రశ్న, గృహజ్యోతిపై మరో ప్రశ్న ఇచ్చారు. పరీక్షలో భాగంగా 4వ పేజీలో



సందేశ్



కుశాల్‌కుమార్



సిద్ధ్విక్ సుహాస్

# జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో తెలంగాణ జయకేతనం

## టాప్ -10 ర్యాంకుల్లో మూడు కైవసం

- ఆలిండియా మూడో ర్యాంకు సాధించిన సందేశ్
- ఐదో ర్యాంకుతో అదరగొట్టిన కుశాల్‌కుమార్
- పదో ర్యాంకుతో సత్తాచాటిన సిద్ధ్విక్ సుహాస్

హైదరాబాద్, జూన్ 9 (నమస్తే తెలంగాణ): జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో తెలంగాణ విద్యార్థులు సత్తాచాటారు. టాప్ -10 ర్యాంకుల్లో మూడు రాష్ట్ర విద్యార్థులే కైవసం చేసుకున్నారు. హైదరాబాద్ విద్యార్థి బీ సందేశ్ ఆలిండియా మూడోర్యాంకుతో అదరగొట్టాడు. ఇక పుట్టి కుశాల్‌కుమార్ ఐదోర్యాంకు, ఎస్ ఎస్‌డీబీ సిద్ధ్విక్ పదో ర్యాంకుతో సత్తాచాటారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు ఆదివారం విడుదలయ్యాయి. ఐఐటీ మద్రాస్ ఈ ఫలితాలను విడుదల చేసింది. ఆలిండియా టాప్ -10లో ఐఐటీ మద్రాస్ జోన్ నుంచి నలుగురు విద్యార్థులు చోటు దక్కించుకున్నారు. దీంట్లో ముగ్గురు తెలంగాణ విద్యార్థులుండటం విశేషం. మద్రాస్ జోన్ నుంచి టాప్ -100లో 9, టాప్ -200లో 13, టాప్ -300లో 27, టాప్ -400లో 38, టాప్ -500లో 48 మంది విద్యార్థులున్నారు. మద్రాస్ జోన్ నుంచి మొత్తంగా 5,136 మంది క్వాలిఫై అయ్యారు. తెలంగాణ విద్యార్థి శ్రీనిత్య దేవరాజ్ 268 4వ పేజీలో

### అలిండియా టాపర్‌గా వేద్ లాహోటి

**360కి 355 మార్కులు.. జేఈఈ చరిత్రలోనే అత్యధికం**

**సౌత్ జోన్ మహిళా టాపర్‌గా శ్రీనిత్య దేవరాజ్** 4

# మాకిచ్చిన మాట నెరవేర్చండి

## ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్



ఆదివారం భూపాలపల్లి జిల్లా మహదేవపూర్‌లో సమావేశమైన తెలంగాణ ఉద్యమకారులు

- 250 గజాల చొప్పున ఇంటి స్థలం ఇవ్వాలి
- పింఛన్లు, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలి
- జార్ఖండ్ మాదిరిగా పింఛన్ అందించాలి
- ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి
- సర్కార్‌కు తెలంగాణ ఉద్యమకారుల వినతి
- పలు జిల్లాల్లో ప్రత్యేక సమావేశాలు

ఎన్నికల కోడ్ అంటూ పథకాల అమలును ఇప్పటి వరకు దాటవేశారు. ఇప్పటికైనా హామీలు అమలు చేయండి. ఆరు గ్యారెంటీల్లో ఒకటైన ఇంటి స్థలాన్ని ఎఫ్ఐఆర్‌తో సంబంధం లేకుండా కేటాయించాలి. సంక్షేమ పథకాల్లో ప్రత్యేక కోటా కల్పించాలి.


-డాక్టర్ చీమ శ్రీనివాస్, ఉద్యమకారుల ఫోరం చైర్మన్

మహదేవపూర్/ములుగు రూరల్/నెక్కొండ/చెన్నారావుపేట/హనుమకొండ, జూన్ 9 : తమను అన్ని విధాలా ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వాన్ని కోరారు. 250 గజాల ఇంటి స్థలంతో పాటు జార్ఖండ్ రాష్ట్రంలో మాదిరిగా ప్రతి నెలా పింఛన్ ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, హెల్త్ కార్డులు, బస్ పాస్‌లు అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా మహదేవపూర్‌లో, ములుగు జిల్లా కేంద్రంలో, వరంగల్ జిల్లా నెక్కొండలో, చెన్నారావుపేటలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర నాయకుడు ఆయూబొద్దీన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని కోరారు. ఆయాచోట్ల జరిగిన సమావేశాల్లో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి, మహదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్, అన్కారీ ప్రభాకర్, ములుగు జిల్లా అధ్యక్షుడు మురహరి భిక్షపతి, సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శులు అల్లి యాదగిరి, కౌడగాని రాజీరు, ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, 2వ పేజీలో

### 5 రోజులు భారీ వర్షాలు

- చురుగ్గా రుతుపవనాలు
- తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో గాలివాన

2



# జమ్ములో ఉగ్రదాడి



- టూరిస్టు బస్సుపై టెర్రరిస్టుల కాల్పులు
- పొదలమాటున దాక్కొని ఘాతుకం
- తప్పించబోయి.. లోయలో పడిన బస్సు
- 9 మంది మృతి.. 33 మందికి గాయాలు

న్యూఢిల్లీ, జూన్ 9: జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడ్డారు. కొంతమంది భక్తులు ప్రయాణిస్తున్న ఓ బస్సుపై దాడికి తెగబడ్డారు. ఆదివారం ఇక్కడి ఓ పుణ్యక్షేత్రం నుంచి బయల్దేరిన ఓ బస్సుపై కాల్పులు జరిపారు. దీంతో బస్సు అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో మొత్తం 9 మంది ప్రాణాలు కోల్పోయారని, మరో 33 మంది గాయపడ్డారని రియాస్ జిల్లా ఎస్ఎస్‌సీ మోహితా శర్మ చెప్పారు. శివ్‌ఖోరి ఆలయం నుంచి కాత్రాకు వస్తుండగా.. తిర్యాత్ గ్రామం వద్ద సాయంత్రం 6.15 గంటలకు దాడి జరిగిందని, దీంతో బస్సు అదుపు తప్పి లోయలోకి పడిపోయిందని తెలిపారు. రాజౌరీ, పూంఛ్, రియాస్‌లలో ఎత్తైన కొండ ప్రాంతాల్లో చెట్ల 2వ పేజీలో